నెల్లూరుజిల్లాలో

# తూర్పుబెంగాల్ శరణార్థులు ప్రమాదకరం!

25 వేలమంది తూర్పు బెంగాల్ శరణార్థులను తీసుకోమంటే, మాకు వీలుపడదని కలెక్టరుగారు లోగడ వ్రాసేవారు. కాని మళ్లీ ప్రభుత్వం 50 వేల మందిని తీసుకోక తప్పదని వ్రాసిందట. తీసుకోని తీరాలని ప్రభుత్వం పట్టుబడితే కలెక్టరుగారు ఏమిచేయగలుగుతారు-పూర్వం నుండే అంతస్సు. 16 లక్షల జనాభాగల నెల్లూరు జిల్లా 50 వేలమంది కాందిశీకులను భరించడమంటే మాటలుకాదు. కేంద్ర ప్రభుత్వం కొంత సహాయం చెయ్యవచ్చు, శిబిరాలు పెట్టవచ్చు. కాని అసలు బరువు బాధ్యతలు మోయవలసివచ్చేది నెల్లూరు ప్రజలు. శరణార్థులది కేవలం తిండి సమస్యకాదు, అందులో అనేకమైన సమస్యలు, ప్రమాదాలు ఇమిడివున్నాయి. అందువల్ల 50 వేల మంది శరణార్థులను తీసుకోమని ప్రభుత్వం చెప్తున్నదంటే, జిల్లా ప్రజలు తీవ్రంగా ఆందోళన చెందవలసిన సమస్య. ఒక వ్యక్తికి సంబంధించిందికాదు, ఒక పార్టీకి సంబంధించిందికాదు; బాధ్యతగల పౌరులందరూ ఆలోచించవలసిన సమస్య.

జి. ప. చేర్మెన్ శ్రీ మేనకూరు గోపాల కృష్ణారెడ్డి ఈ సందర్భంలో ఒక ప్రకటన చేశారు –

భారత ప్రభుత్వ పునరావాసశాఖకు చెందిన అధికార్లు కొందరు 28 తేది నెల్లూరు సందర్శించి, 50 వేలమంది తూర్పుబెంగాల్ శరణార్థులకు సూళ్లూరుపేటలో పునరావాస కేంద్రం ఏర్పాటుచేయవచ్చునని సిఫారసు చేసారు. 50 వేలమంది అంటే, నెల్లూరుపట్టణ జనాభాలో సగమన్నమాట. 50 వేలమంది శరణార్థులకు జిల్లాలో పునరావాస సౌకర్యం కల్పించడమంటే – భద్రత, వుద్యోగాలు, ఆరోగ్యం, పారిశుద్ధ్యం వగైరా అనేక విషయాల్లో తీవ్రమైన పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుందని ప్రజలు భావిస్తున్నారు. పైగావాళ్లు కలరా వ్యాపించిన ప్రదేశంనుండి వస్తున్నారు. అటువంటి వారిని ఇక్కడకు తీసుకరావటం వాంఛనీయంకాదు. పైగా శ్రీహరికోటలో రాకెట్ కేంద్రం నెలకొల్పబడింది; దానికి గట్టి భద్రతాచర్యలు అవసరమైవున్నాయి. అదీగాక ఈ రాకెట్ కేంద్రంవల్ల నిర్వాసితులైన పదివేల కుటుంబాలకు జిల్లాలోని వివిధ ప్రదేశాలలో పునరావాసం కల్పించడం జిల్లా అధికార్లకు కష్టసాధ్యమైన పనిగావున్నది. జిల్లాఅంతా త్రాగునీటికి కూడా కటకటగావుంది. తొమ్మిది తాలూకాల్లో ఏడు తాలూకాలు క్షామానికి గురికాగా, ఎంత ఆందోళన చేసినా, ప్రభుత్వం సహాయక చర్యలకు పూనుకోలేదు. వ్యక్తి తలసరిఆదాయం, ఒకటి రెండు జిల్లాలను మినహాయిస్తే, రాష్ట్రంలో

—తరువాయి 11 వ పేజీలో

## పల్లెలు



పెన్సికల్ ఎడ్యుకేషనల్ 'సైగుక్' డైరెక్టరు జి.ఆర్ దాస ఇటీవల గూడూరుకు వచ్చినప్పుడు, జనార్దనరెడ్డి వారికి సంస్థలను చూపుతున్నారు.

# కూనిరాగాలు

వీడ్కోలు

దాదాపు 40 సంవత్సరాల జమీన్‌రైతు జీవితంలో నా జీవితం ఏడేళ్లపాటు పెనవేసుకపోయింది- తద్వారా జమీన్‌రైతు పాఠక కుటుంబంతో వొక స్మరణీయమైన పరిచయం ఏర్పడ్డది. ఇప్పుడు ఆ అనుబంధాన్ని వొక విధంగా తెంపుకుని దూరమయ్యాను. గుడ్ బై టు మై రీడర్స్ - అని చెప్పవల్సిరావడం ఎంత బాధాకరమో ఇప్పుడు అర్థమౌతున్నది.

ఈ ఏడేళ్లకాలంలో ఈ శీర్షికద్వారా పాఠకుల్ని దాదాపుగా వారంవారం పలకరిస్తూ వచ్చాను, పలకరింపబడుతూ వచ్చాను. హృదయానికిహత్తిన స్థానికమైన నానావిధ విషయాలను పట్టుకుని పిచ్చిపిచ్చిగా సాగదీస్తూ వ్రాస్తూవచ్చాను. స్థానిక జర్నలిజంలో కొత్తపుంతలు తొక్కి 'జమీన్‌రైతు'ను నిజమైన 'జానపద' పత్రికగా తీర్చిద్ది వీరమరణం పొందిన స్వర్గీయ నెల్లూరు వెంకటరామానాయుడు గారి వూహాపోహల పరిసరాల్లో కైనా ప్రవేశింప గలిగానోలేదో చెప్పలేనుకాని ఆయన దీపం పెట్టిపోయిన ఈ 'జమీన్‌రైతు'ద్వారా నా జర్నలిజం తృష్ణను కొంతకుకొంతైనా తీర్చుకోగలిగాను. నా జన్మ తరింపచేసుకోగలిగాను. స్థానికాలకు వొక విధమైన వార్తా గౌరవాన్ని వొక విధమైన సాంస్కృతిక పరిధిని ప్రసాదించిపోయిన వ్యక్తి రామానాయుడుగారు, వొక విధమైన విశ్వజనీనతను తీసుకొచ్చిన శిల్పి ఆయన. ఆ పరిధిలోనే నన్ను నేను ఇమిడ్చుకుని వార్తారచనలకు వ్యాఖ్యానాలకు పదును పెట్టడం నేర్చుకొన్నాను. అదెంత కష్టమైనపనో అర్థమైంది.

—తరువాయి 8 వ పేజీలో



గూడూరు రోటరీక్లబ్ నూతనాధ్యక్షుడు డాక్టరు వి. భుజగేంద్రరావు

# ఒంగోలు వార్తలు

### జిల్లాజడ్జి బదిలీ

ఒంగోలు జిల్లాజడ్జి శ్రీ యు. సీతు మాధవరావు కృష్ణకు మార్చబడి, వారి స్థానంలో కృష్ణజిల్లాజడ్జి శ్రీ ఆర్. వసేశరా ఒంగోలుకు నియమింపబడినారు.

### కలికవాయి హత్య

కలికవాయి బిట్రగుంటలో జులై 22 తేది గంజిరాములు అనే హరిజనుడు హత్యగావింపబడినాడు. ఈ సందర్భంలో గంజి అంకయ్య, గంజి సుబ్బారావులు అరెస్టుగావింపబడి రిమాండుకు పంపబడినట్లు తెలుస్తున్నది.

### సింగరాయకొండ యస్. ఐ.

ఎస్. ఐ. గా కొత్తగా వచ్చిన శ్రీ ఎ. రాధ అనతికాలంలో పెద్ద సంచలనాన్నే కల్గించారు. నెలరోజులు తిరగకముందే దొంగపేరవారిని 62 మందిని పట్టుకున్నాడు. హేమాహేమీలకు చెందిన మూడు క్లబ్బుల మీద డి. ఎస్. పి. గారి అధ్వర్యంలో దాడి జరిపారు. ఈ క్లబ్బులలోకూడా యాభై మంది అరెస్టు గావింపబడ్డారు. 25 మంది బ్యాతల్స్‌ను నిర్బంధించారు. వీళ్ళందరి మీద చార్జిషీటు దాఖలు చేయబడినాయి.


కలికవాయి బిట్రగుంట హత్యకు సంబంధించి చురుగ్గా వ్యవహరించి, ముద్దాయిలను పట్టుకొని, చార్జిషీటుకూడా దాఖలు చేశారు. మొత్తానికి ఎస్. ఐ. రాధ అంటే హడలుగా వుంది!

### పట్టాల ప్రదానం

కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య వరుసబెట్టి అన్నిచోట్ల పేదలకు వందలు వేలు పట్టాలు దానం చేసుకుంటూ పోతున్నారు.

కనిగిరి తాలూకా కంకాలదిన్నెలో పది గ్రామాలకు చెందిన 176 మంది పేదలకు పట్టాలు ఇచ్చారు. ఈ పట్టాల మొత్తం విస్తీర్ణం 351-56 ఎకరాలు. కనిగిరిలో 22 గ్రామాలకు చెందిన 464 మందికి 1669-46 ఎకరాలకు పట్టాల ప్రదానం చేశారు. కనిగిరి సభకు కందుకూరు ఆర్. డి. ఓ. శ్రీ రాజగోపాలసింగ్ అధ్యక్షత వహించారు. పొదిలి తాలూకాలోని 13 గ్రామాలకు చెందిన పేదవారికి 541 పట్టాలు పంచారు. చినగంజాంలో 105 మందికి; అద్దంకిలో 8 గ్రామాలకు చెందిన 70 మందికి; కరవదిలో 77 మంది హరిజనులకు భూదానం చేశారు. చినగంజాం సభకు ఒంగోలు సబ్ కలెక్టరు శ్రీ కె. మోహన్ చందా అధ్యక్షత వహించారు. అద్దంకి సభకుకూడా ఆయనే అధ్యక్షించారు.

—తరువాయి 12 వ పేజీలో



# స్మృత్యంజలి

అమృత హృదయుడు,
నిరాడంబరుడు,
స్నేహశీలి,
పేదలపాలిటి పెన్నిధి అయిన

## శ్రీ పొన్నలూరు శ్రీనివాసులురెడ్డి

అకాల మృత్యువువాతబడి 10 తేదికి
రెండుసంవత్సరాలు నిండుతాయి.

ఈ ద్వితీయ వర్ధంతి సందర్భంలో
మా స్మృత్యంజలి ఘటిస్తున్నాము.

— ఇట్లు —

కాంటినెంటల్ మైకా ఎక్స్‌పోర్ట్సు అండ్ ఇంపోర్ట్సు కంపెనీ
కాంటినెంటల్ డ్రై ఎలక్ట్రికల్స్ సిబ్బంది, శ్రామికులు,
గూడూరు.
మరియు, నెల్లూరు జిల్లా జనసంఘం.

# ఒంగోలు

(నవ శీకారవ)

అన్ని నకర్లోనూ కలెక్టరు శ్రీ చంద్రయ్య మాట్లాడుతూ ప్రభుత్వంనుండి కొరగా వర వతి సౌకర్యంపొంది కావుం, ఎలక్ట్రిసిటీ, అయిల్ ఇంజన్లు, ఎరువులు సమకూర్చు కొని, బాగవండింది అభివృద్ధికి రావలసిం దిగా వర్తాలు పొందిన పేదవారికి హితవు చెప్పారు.

## కారంచేడు హైస్కూలు

కారంచేడు హైస్కూలంటే రాష్ట్ర వ్యాపితమైన పేరుంది. ఎస్. ఎస్. ఎల్. సి. వంటి పబ్లిక్ పరీక్షలలో నూటికి నూరు పాళ్ళు వుత్తీర్ణతను సాధించే వుత్తమ హైస్కూలని ఖ్యాతి. ఆ ఖ్యాతిని ఇప్పటికీ కాపాడు కొంటున్నారో లేదో తెలియదు కాని, ఆ హైస్కూలు వార్షికోత్సవం (ఏవో అవాంతరాలవల్ల మార్చిలో జరగలేదట) మొన్న కలెక్టరు శ్రీ చంద్రయ్య అధ్యక్షతన ఉత్సాహంగా జరిగింది. వ్యవహర్త శ్రీ యార్లగడ్డ రంగనాయకులు చౌదరి స్కూలు పురోభివృద్ధిని సమీక్షించారు. హెడ్మాష్టరుగారు నివేదిక చదివారు. సబ్ కలెక్టరు శ్రీ మోహన్‌కందా బహుమతి ప్రదానం జరిపారు. ఆటలపోటీలు, వైజ్ఞానిక ప్రదర్శనలు, వాటిలో విజయులైన వారికి సోషల్ వెల్ఫేర్ ఆఫీసరు శ్రీ పి. ఆర్. సౌందరరాజన్‌చే బహుమతుల వంపకం ఇత్యాది కార్యక్రమమంతా యథా విధిగా జరిగింది.

అరోజే కలెక్టరుగారు స్కౌటింగ్స్ కాల నికి ప్రారంభోత్సవం జరిపి, కాలనీలో వన మహోత్సవం చేశారు.

ఈ హైస్కూలు వార్షికోత్సవం సంద ర్భంలో, ముచ్చటగా తెలుగులో టైపుచేయ బడిన పంచాయతీ కార్యకలాపాల నివేది కను చూడడం తటస్థించింది. సంవత్సరా నికి రూ 1,45,000 ల ఆదాయంగల ఈ పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలను దది విశే వంపు పుస్తుంది. ఆ వివరాలు ప్రత్యేకంగా ఇంకోదఫా ఇస్తాము.

## కందుకూరు కాలేజి

కృష్ణస్వామిగారు కనుమరుగైనా, కందు కూరు కాలేజి, ఆయన నెలకొల్పిన సత్సాం ప్రదాయాలను వీడలేదు. ఆ సాహిత్య-కళా- సేవా సౌరభాలు ఈనాడూ గుబాళి స్తూనే వున్నాయి. ఆయన మూర్తి ప్రతిబిం బిస్తూనేవుంది.

ఇటీవల కాలేజిలో రెండు సభలు జరి గాయి- ఒకటి అభినందనసభ, ఇంకొకటి సంస్మరణ సమావేశం. "కావ్యనాటక నవ లాది బహువిధ సాహిత్య ప్రక్రియ స్రష్ట, రామాయణ కల్పవృక్షాది సరసకావ్య నిర్మాత, సాహిత్య శిల్పకళా మర్మజ్ఞుడు, నిర్భీకచిత్తుడు, మూర్తీభూత సనాతన హైందవ వ్యవస్థాధర్మము అయిన కవి సామ్రాట్ డాక్టర్ విశ్వనాథ సత్యనారా యణకు అపూర్వము, అపురూపమునయిన జ్ఞానపీఠసాహిత్య బహుమానం లభించిన శుభతరుణంలో" అభినందనసభ. ప్రిన్సి పాల్ శ్రీ ఆర్. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. జి. వి. నారాయణ, శ్రీమతి సుజాత మోహనరావు, ఆర్. పద్మనాభ రావు, బి. అప్పయ్యశాస్త్రి, పి. శివ ప్రసాదశర్మ గారలు విశ్వనాథసాహిత్య ప్రక్రియలు ఒక్కోదానిని ఎన్నుకొని వుప న్యసించారు. శ్రీ కె. విశ్వనాథరెడ్డి అభి నందన తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, శ్రీ ఎజా. వెంకటప్పయ్య వందన ప్రతిపాదన చేశారు.

★ ★ ★

రెండవది కళాప్రపూర్ణ గుర్రం జాషువా గారి శ్రద్ధాంజలిసభ. ప్రిన్సిపాల్‌గారే అధ్య క్షత వహించారు. విద్యార్థి జి. వి. ఆర్. కృష్ణరావు, అధ్యాపకులు వి.వి.వి. హెచ్.వి. ప్రసాదరావు, శ్రీమతి సుజాత, ఎ. భీమ రాజు, ఎ. పురుషోత్తంగారలు జాషువాగారి వివిధ కావ్యాల ప్రశస్త్యాన్ని వుగ్గడిస్తూ మాట్లాడారు.

సంతాపతీర్మానం జాషువావట్ల వారి కున్న భక్తి గౌరవాల ప్రతీకగావుంది: సమకాలీన సమస్యలకు హృదయం స్పందింప గుండె లోతుల్లోంచి పండువెన్నె లలు బొలువారే మధుర పేశలమైన కవి తను-, కన్నీరుకురిసే వ్యధితుల కరుణా మయగాధలను-, దేశభక్తి ప్రబోధక దివ్య వైతాళిక గీతాలను విపుల రసభావ గంభీ రంగా రచించినవాడు; కవితలో తెలుగు వలుకువాడిని వేడిని గుర్తించినవాడు; నర నరానవ్యాపించిన అస్పృశ్యతాదౌర్జన్యంపై, కులతత్వ పాశవికత్వంపై కవితా వజ్రా యుధాన్ని రుళిపించినవాడు; అర్థశతాబ్దిగా తెనుగుజాతిని తన కవితాసితార గానంతో రసమయలోకాలలో విహరింపజేసినవాడు; రసజ్ఞుడు, మానవతావాది, హృదయవాది, కవికోకిల జాషువా నిర్యాణం ఆధునికాంధ్ర సాహిత్య జగత్తుకు ఒక తీరనిలోపం; రస జ్ఞులకు, అభ్యుదయకాములకు గుండెకోత- అని విలపించారు కందుకూరు కాలేజి వారు.

## అగ్నిప్రమాదాలు

పొదిలి సమితిలోని గంగపాలెంలో 26 తేది 68 ఇండ్లు కాలిపోయ్యాయి; ఇందులో 18 హరిజనులవి. 70 వేలు నష్టం. సమితి ప్రెసిడెంటు శ్రీ కాశిరెడ్డి, తాసిల్దారు శ్రీ వెంకటేశ్వరరావుగారలు బాధితులను పరామర్శించివచ్చారు.

కొండపి సమితిలోని పెట్లూరులో గత 20 తేది అగ్నిప్రమాదం సంభవించి 100 ఇండ్లు బూడిదైపోయ్యాయి. 2 లక్షలరూపా యల ఆస్తినష్టం వుంటుందని రెవిన్యూ అధి కార్ల అంచనా. వి.కి.టి. గోపాలకృష్ణదాస్, డిప్యూటీతాసిల్దారు లక్ష్మయ్యగారలు ఆ గ్రామా నికి పోయివచ్చారు.




నెల్లూరుజిల్లాలో పలుశాఖలు కల్గిన బ్యాంకి సిండికేట్‌బ్యాంకి. అందుకే అది జిల్లాలో 'లీడ్‌బ్యాంకు'గా నిర్ణయమయింది. సిండికేట్‌బ్యాంకి నెల్లూరుశాఖ మొన్న 24 తేది బ్యాంకుల జాతీయకరణ ద్వితీయ వార్షికోత్సవాన్ని జరిపింది. సభకు అధ్యక్షత వహించిన ఆర్. ఎల్. రెడ్డిగారిని, స్వాగతంచెప్తున్న పిఅంటు ఎజా. ఎన్. బల్లాల్‌గారిని చిత్రంలో చూడవచ్చు.

## కొత్త హైస్కూలు

పొదిలితాలూకా మర్రిపూడిలో చీరాల వాసి శ్రీ బాదా నాగమ్మ సుబ్రహ్మణ్యం గారి 10 వేల విరాళంతో నెలకొల్పబడిన హైస్కూలుకు, జి. వ. ఛేర్మెన్ శ్రీ డి. వి. రమణారెడ్డిగారు జూలై 27 తేది ప్రారం భోత్సవం జరిపారు. డి. ఇ. ఓ. శ్రీ వెంకా రెడ్డి, సమితిప్రెసిడెంటు శ్రీ కాశిరెడ్డి, జి.వ. డిప్యూటీ సెక్రటరీ శ్రీ వి. నాగేశ్వరరావు, శ్రీ ఉపేంద్రగుప్త (చీరాల) ప్రభృతులు దాత సుబ్రహ్మణ్యం ఔదార్యాన్ని కొనియాడుతూ మర్రిపూడి అదృష్టాన్ని అభినందిస్తూ మాట్లాడారు.

## కొండపి సమితి "వెన్నూరు" సర్పంచి తొలగింపు

కొండపి సమితిలోని 'వెన్నూరు' గ్రామ సర్పంచ్ శ్రీ కాకాని కోటయ్య వరుసగా గత నవంబరు, డిసెంబరు, జన వరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో పంచాయితీ మీటింగులు జరపలేదని ఒంగోలు జిల్లా పంచాయతీ ఆఫీసరు గత ఏప్రెల్ 20 తేది తనిఖీచేసి ఆ సదరు సర్పంచ్‌ను పదవినుంచి తొలగించవల్సినదిగా జిల్లా కలెక్టరుకు సిఫార్సుచేశారు. దానిమీదట జిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్యగారు ఆ గ్రామ సర్పంచ్ కాకాని కోటయ్యను తొలగిస్తూ గత 2 తేది వుత్తర్వు జారీ చేశారు. ఒంగోలుజిల్లాలో ఈ విధంగా తొలగించబడిన మొట్టమొదటి సర్పంచ్ ఈయనే. ఇట్లాంటి సర్పంచ్‌లు జిల్లాలో ఇంకా చాలామంది వున్నారు. వాళ్ళకూ ఇదేగతి పట్టుందా?

—మా ఒంగోలు విలేఖరి.

### జమీన్‌రైతు

| | |
|---|---|
| సంవత్సరం చందా | రు. 15–00 |
| 6 మాసములకు | రు. 8–00 |
| విడిప్రతి | రు. 0-30 |


గూడూరు పురజనులకు ★ శుభవార్త

# శ్రీ దుర్గా విలాస్

## గూడూరు

( వై. నరహరిరెడ్డి పార్కు ఎదుట )

అధునాతన మాంసాహార భోజన హోటల్

## ప్రారంభం తేది 5-8-71

పసందైన విందు ఏర్పాటులకు దయచేసి మాతో సంప్రతించండి.

SRI DURGA VILAS

(opp. Y. Narahara Reddy Park)

GUDUR


Edited, Printed, and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)